TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 73 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.07.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## ఆర్టీఐ వారోత్సవాల 'లోగో' ఆవిష్కరణ



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) వారోత్సవాల లోగోను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం ఆర్టీఐ చీఫ్ కమిషనర్ సి చంద్రశేఖర్‌రెడ్డి, కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాస్, ఎం. పర్వీన్, డి భూపాల్, వైష్ణవి తదితరులు సీఎంను కలిశారు. ఈనెల ఐదు నుంచి 12 వరకు ఆర్టీఐ వారోత్సవాలు రాష్ట్రంలో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సీఎంతో ఆర్టీఐ కమిషనర్లు ఆయా అంశాలపై చర్చించారు. ఈనెల తొమ్మిదిన రవీంద్రభారతిలో ఆర్టీఐ సదస్సులో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సైతం పాల్గొననున్నారు.

## సీజేఐపై దాడికి తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ఖండన



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై సోమవారం జరిగిన దాడిని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి కె. మురళీమోహన్ సోమవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉన్న దేశ సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తిపై దాడి అంటే అది యావత్ భారత న్యాయవ్యవస్థపైనే దాడి చేసినట్టేనంటూ తప్పుబట్టారు. ఇది రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య పునాదులకు మచ్చుతెచ్చే సంఘటనగా భావిస్తున్నట్టు చెప్పారు. సుప్రీంకోర్టు అత్యున్నత భారత న్యాయవ్యవస్థకు, న్యాయం పట్ల దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక అని చెప్పారు. అలాంటి పవిత్రస్థలంలో ఇలాంటి హేయమైన దుర్ఘటన చోటు చేసుకోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఈ బాధాకర ఘటనను యావత్ న్యాయమూర్తులు తీవ్రంగా ఖండించారని తెలియజేశారు. ఇలాంటి బెదిరింపులు, అవమానాలు, దాడులు న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను ఏ కోశానా భయపెట్టలేవని వివరించారు. నిష్పాక్షిక న్యాయపాలనను అడ్డుకోలేవని గుర్తు చేశారు. ఇలాంటి దాడులతో న్యాయమూర్తుల మనోధైర్యం ఎప్పటికీ దెబ్బతినదని హితవు పలికారు. న్యాయం కోసం , రాజ్యాంగ పరిరక్షణకోసం , చట్ట పరిపాలన కోసం మేము అచంచలంగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. న్యాయమూర్తులపై దాడి అంటే న్యాయవ్యవస్థపైన దాడి అని, ప్రజాస్వామ్య హదయంపై గాయంలాంటిది అభిప్రాయపడ్డారు. సత్యం మాత్రమే గెలుస్తుందన్నారు. సత్యం, న్యాయం, పరస్పర మర్యాద ఇవి మన మార్గదర్శక సూత్రాలని పేర్కొన్నారు.

దాడికి పాల్పడిన మనువాదిని శిక్షించాలి : డీవైఎఫ్ఐ

న్యాయస్థానంలో సీజేఐపై చెప్పు విసిరి దాడిచేసిన కిషోర్ అనే న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిష్పక్షపాతంగా తీర్పులు చెప్పే సీజేఐపై ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని వ్యతిరేకించే వ్యక్తులు, సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఫెడరేషన్ ఖండన


సీజేఐపై దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య ఖండించారు. ఈ దాడితో సనాతన వాదుల భావ దారిద్ర్యం బయటపడిందన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్న సీజేఐపై భౌతిక దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టివేత




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ అంశంపై రాష్ట్ర హైకోర్టులో రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున విచారణకు నిరాకరించింది. విచారణ పరిధి హైకోర్టులో ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గతవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ని తీసుకువచ్చింది. అయితే ఈ జీవోను వ్యతిరేకిస్తూ గతనెల 29న వంగ గోపాల్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈసారి ఎన్నికల్లో తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాననీ, ప్రభుత్వ జీవోతో తనకు నష్టం జరుగుతుందని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ దవే, అభిషేక్ మను సింఘ్వీ, ఏడీఎన్ రావులు హాజరయ్యారు. తొలుత పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసినట్టు చెప్పారు. మధ్యలో ప్రభుత్వం తరపు న్యాయవాది ఏడీఎన్ రావు జోక్యం చేసుకొని ఇదే అంశంపై హైకోర్టులో రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనానికి నివేదించారు. ఈ వాదనలపై జస్టిస్ విక్రమ్ నాథ్ స్పందిస్తూ "హైకోర్టు స్టే ఇవ్వకపోతే, ఆర్టికల్ 32 కింద సుప్రీంకోర్టుకు వస్తారా?. అసలు 32 ప్రకారం పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారు" అని ప్రశ్నించారు. మరోసారి పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ దసరా సెలవులకు ముందు, హైకోర్టు చివరి పని దినం రోజు ముగిశాక శుక్రవారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 తీసుకువచ్చిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశామన్నారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం.. జీవోపై స్టే ఇవ్వలేదని తెలిపారు. అందువల్లే రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టును ఆశ్రయించినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో 9 ప్రకారం ఈ నెల 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుందని తెలిపారు. అందువల్ల స్టే ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది అభ్యర్థించారు. అలాగే ఇదే అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లపై ఈ నెల 8న హైకోర్టు విచారణ చేపట్టనున్నట్టు వివరించారు.ఈ వాదన లతో ఏకీభవించని ధర్మాసనం పిటిషన్‌ను విచారిం చేందుకు నిరాకరించింది. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు ఎలా వస్తారని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. ఈ అంశంపై హైకోర్టులోనే రెండు పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే తగిన ఉత్తర్వులు పొందాలన్నారు. విచారణ పరిధి రాష్ట్ర హైకోర్టు పరిధిలోనిదని తేల్చి చెప్పారు. పిటిషన్‌ను ఉప సంహరించుకునేందుకు పిటిష నర్‌కు స్వేచ్ఛను ఇస్తూనే డిస్మిస్ చేస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## వైద్యశాస్త్రంలో ముగ్గురికి నోబెల్




స్టాకహోం :అమృత్ తెలంగాణ: రోగ నిరోధక వ్యవస్థకు సంబంధించిన కొత్త ఆవిష్కరణలకు ఈ ఏడాది వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి ముగ్గురిని వరించింది. జపాన్‌కు చెందిన షిమోన్ సకాగుచి, అమెరికాకు చెందిన మేరీ ఇ.బ్రుంకొవ్, ఫ్రెడ్ రామ్స్‌డెల్‌లు ఈ బహుమతిని పంచుకోనున్నారు. రోగ నిరోధక వ్యవస్థలో సెక్యూరిటీ గార్డులుగా పిలిచే రెగ్యులేటరీ టి కణాలను వీరు గుర్తించారు. రోగ నిరోధక కణాలు మన శరీరంపైనే దాడి చేయకుండా ఈ టి కణాలు అడ్డుకుంటాయని వారు గుర్తించారు. రోగ నిరోధక వ్యవస్థ ఎలా పని చేస్తుంది, మనందరిలోనూ తీవ్రమైన ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఎందుకు వృద్ధి చెందవో అర్థం చేసుకోవడానికి ఈ ఆవిష్కరణలు బాగా ఉపయోగపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపె వ్యాఖ్యానించారు. ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్లకు కొత్త చికిత్సలను అభివృద్ధిపరచడానికి ఈ ఆవిష్కరణలు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే రోగ నిరోధక కణాలను షిమోన్ సకగుచి తొలుత 1995లో కనుగొన్నారు. ఆ తర్వాత 2011లో ఆ కణాలు పనిచేయడానికి కీలకమైన జన్యువును అమెరికన్ పరిశోధకులు మేరీ, ఫ్రెడ్‌లు కనుగొన్నారు. రెండేళ్ళ తర్వాత సకగుచి ఈ ఆవిష్కరణలన్నింటినీ అనుసంధానిస్తూ తాను గుర్తించిన ఈ టి కణాల అభివృద్ధికి ఫాక్స్ పి3 జన్యువు కారణమవుతోందని రుజువు చేశారు.ముందుగా వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించడంతో ఇక వరుసగా ఈ వారమంతా వివిధ విభాగాల్లో నోబెల్ బహుమతులు ప్రకటిస్తారు.

చివరిగా నోబెల్ శాంతి బహుమతి ప్రకటన వెలువడుతుంది. వీరందరికీ డిసెంబరు 10న బహుమతి ప్రదానం వుంటుంది.

## న్యాయవాది రాకేష్ కిషోర్ సస్పెండ్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సోమవారం ఉదయం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పై షూ విసిరేందుకు యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్‌ని బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సస్పెండ్ చేసింది. కాగా, సోమవారం ఉదయం కోర్టులో విచారణ సమయంలో రాకేష్ కిషోర్ అనే న్యాయవాది సిజెఐపైకి తన చెప్పుని విసిరే యత్నం చేశారు. వెంటనే భద్రతాసిబ్బంది అప్రమత్తమై అతనిని కోర్టు బయటకి లాకెళ్లి పోలీసులకి అప్పగించారు. తాను ఆ సమయంలో.. సనాతనానికి జరిగే అవమానాన్ని మేము సహించము అని గట్టిగా అరిచారు.

## ఫార్మాలో రూ.9 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎల్‌లిల్లీ దేశంలోనే మొదటి సారిగా తమ తయారీ హబ్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్టు ప్రకటిం చింది. ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ.9000 కోట్లు) భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కంపెనీ ప్రతినిధులు కలుసుకుని కీలక చర్చలు జరిపారు. అనంతరం కంపెనీ తమ విస్తరణ ప్రణా ళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే తయారీ క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. తయారీ సామర్థ్యం, పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణను ఇక్కడి నుంచే దేశ వ్యాప్తంగా అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగా వకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమి స్టులు, అనలిటికల్ సైంటి స్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెట్లు నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతిని ధులు తెలిపారు. డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔష ధాలు, కొత్త ఆవిష్క రణలపై కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎల్‌లిల్లీ కంపెనీ కార్యకలా పాలున్నాయి. హైదరా బాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్‌లోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది.




తెలంగాణకు గర్వకారణం: సీఎం రేవంత్‌రెడ్డి

ప్రపంచ దిగ్గజ ఫార్మా కంపెనీ ఎల్‌లిల్లీ భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణకు గర్వ కారణమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంపై నమ్మకముంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా పేరొందిందనీ, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నదని చెప్పారు. 1961లో ఐడీపీఎల్ స్థాపించినప్పటి నుంచే హైదరాబాద్ దిగ్గజ ఫార్మా కంపెనీలకు చిరునామాగా మారిందనీ, ప్రస్తుతం 40 శాతం బల్క్ డ్రగ్స్ ఇక్కడే తయారవుతున్నాయని గుర్తు చేశారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామనీ, అందుకు కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎల్‌లిల్లీ కంపెనీ పెట్టుబడులు తెలంగాణలో పరిశ్రమల విస్తరణ తీరును ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు.

## మైనర్ల ట్రాప్‌హౌస్ పార్టీ

మొయినాబాద్, రాజేంద్రనగర్ : అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని ఓ ఫామ్‌హౌస్‌లో మైనర్ల ట్రాప్‌హౌస్ పార్టీ నిర్వహించారు. ఇన్‌స్టాలో పరిచయంతో 65 మంది కలిసి సెలబ్రేషన్స్ చేసుకున్నారు. పక్కా సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి, 59 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో కేసులో రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలోని హుక్కా స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది మందిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కెనడా నుంచి హైదరాబాద్ వచ్చిన ఇషాన్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడ్డాడు. సెల్ఫ్ పార్టీలను కండక్ట్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ట్రాప్‌హౌస్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పేజ్ క్రియేట్ చేసి.. సుమారు 65 మందితో ఈ నెల 4వ తేదీన మొయినాబాద్ మండలం పెద్దమంగళారం గ్రామ సమీపంలోని చెర్రీ అండ్ ఓక్స్ ఫామ్‌హౌస్‌లో పార్టీ ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై మెరుపు దాడి నిర్వహించారు. 65 మందిలో 59 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో 22 మంది మైనర్లుగా గుర్తించారు. అందులో 5 మంది అమ్మాయిలు ఉండగా, 17 మంది అబ్బాయిలు. వీరికి డ్రగ్స్ టెస్ట్ చేయగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ వచ్చింది. 8 విదేశీ మద్యం బాటిళ్లను సీజ్ చేశారు

# గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలు - 2025

# ROs, ARO s స్టేజ్ 1,2 శిక్షణా కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామ పంచాయతీలకు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో, సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణలో కీలకమైన ROs (Returning Officers) స్టేజ్–II / AROs (Assistant Returning Officers) స్టేజ్–I అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికల నిర్వహణలో పాటించవలసిన నియమాలు, ప్రామాణిక ప్రక్రియలు , బాధ్యతల పై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ACLB రాజేశ్వర్ ,dpo రమేష్, dlpo ఫణీంద్ర, శిక్షణా నిర్వాహకులు లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, “ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యం. అధికారులు వారి విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని” అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలుగజేయడమే ఉద్దేశమని తెలిపారు. మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





కేంద్రీయ విద్యాలయం పరిశీలిస్తున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించబడుతున్న కేంద్రీయ విద్యాలయ (KV) భవనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు, KVS ప్రధాన కార్యాలయం (HQ) సమర్పించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (DPR) కు అనుగుణంగా నిర్మాణం కొనసాగుతున్నదా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీలో EE - R&B, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్, మునిసిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, SE - NPDCL, అశోక్ అటుకాపురం, ప్రిన్సిపాల్ I/C, కేవీ ఆదిలాబాద్ సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో CPWD తరపున, AE – సివిల్, AE – ఎలక్ట్రికల్, సైట్ ఇంజనీర్ హాజరై, ప్రాజెక్ట్ పురోగతిపై వివరణ ఇచ్చారు. కలెక్టర్ నిర్మాణ నాణ్యతకు సంబంధించి అవసరమైన సూచనలు అందిస్తూ, విద్యార్థులకు భవిష్యత్‌లో సరైన పాఠశాల వాతావరణం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “కేంద్ర ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా, కేంద్రీయ విద్యాలయం విద్యా ప్రమాణాలకు తగిన వసతులతో నిర్మితమవుతుందని ధృవీకరించేందుకు కమిటీ పనిచేస్తుంది” అని పేర్కొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా కేంద్రం లోని ఖానాపూర్, తిరుపల్లి, బొక్కలగూడ, భగత్ సింగ్ నగర్ ,TWRJC స్కూల్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల వరదల వలన హరి ఓం నగర్ బ్రిడ్జి డ్యామేజ్ అయినందున మరమ్మతులకు 12 లక్షలకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులు త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే భగత్ సింగ్ నగర్ లో మిషన్ భగీరథ పనులు పరిశీలించి కేంద్రీయ విద్యాలయంనకు నీటి సరఫరా పూర్తిచేయాలని ఆదేశించారు. తిర్పెల్లి రామాలయం ను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రోడ్డు పనుల సమస్యను అధికారులతో చర్చించారు. ఖానాపూర్, అబ్దుల్లా చౌక్ పరిధిలో నీటి సరఫరా లేని కాలనికి వేరే వార్డు ద్వారా ఇంట్రా కనెక్షన్ పూర్తిచేసి నీటి సరఫరా అందించాలని సూచించారు.

అమృత్ 2.0 లో భాగంగా TWRJC పాఠశాల పరిధిలో నీటి ట్యాంక్ నిర్మాణ పనులు లేబర్ లను పెంచి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సీసీఎన్ రాజు, తదితరులు ఉన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ని కలిసిన ధనావాలు తెలిపిన అటవీ శాఖ అధికారులు



జిల్లా కలెక్టర్ ను సన్మానిస్తున్న అటవీ శాఖ అధికారులు



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : అటవీ అధికారుల పై పోలీస్ ఆదిలారులపై దాడులు చేస్తున్న నిందితుల పై కేసు నమోదు చేసి అలాగె ఒక కేశవపట్నం గ్రాముస్తుడు అల్తాఫ్ పై PD act కేసు పెట్టి నందుకు జిల్లా కలెక్టర్ జిల్లా SP గారికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ మరియు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసిషన్ అధికారులు కృతజ్ఞతలు తెలిపినారు... ఇలాంటి సహాయ సహకారాలు ఎప్పటికి అటవీ శాఖ కి ఉండాలని ఆశిస్తున్నట్లు గా తెలిపినారు.. PD act పెట్టడానికి సూచనలు ఇచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి అటవీ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపినారు

# మంత్రి పొన్నం, క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్, డిమాండ్.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం, పై ఎమ్మార్పీఎస్, మండిపాటు




జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 06 జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,హాజరై మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లోని “జూబ్లీహిల్స్” లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే “పద్మ శ్రీ” మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు, డబ్బులు మరియు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వుల పండుగ బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహణ

## కన్నుల పండుగగా అంగరంగ వైభవముగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బతుకమ్మ సంబరాలు కుటుంబ సమేతంగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ వేడుకలను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన కుటుంబ సమేతంగా మరియు ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ పోలీసు అధికారులు సిబ్బంది, హొమ్ గార్డ్స్ సిబ్బంది మరియు వివిధ పోలీస్ వింగ్స్ లో పని చేసే మహిళా పోలీసులు బతుకమ్మ పండుగ సంబరాలల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారితో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడడం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనందుకు ఆనందంగా ఉందని తెలియజేశారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందటం గొప్ప విషయమని తెలియజేశారు, పువ్వుల పండుగ తెలంగాణ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం ఆనందకరమని తెలియజేశారు.

జిల్లాలోని పోలీసు స్టేషన్ల మరియు కార్యాలయాల సిబ్బంది బతుకమ్మలను అందంగా అలంకరించి తీసుకురావడం జరిగింది. అత్యంత సుందరంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులను ప్రచారం చేసి జిల్లా ఎస్పీ ప్రోత్సహించారు. బతుకమ్మలను పేర్చి ఆడుతూ,ఐక్యత, ప్రేమను కలిపి రంగరిస్తూ మానవహారం ఏర్పరిచి పాటలు పాడడం జరిగింది.

పాల్గొన్న మహిళలందరికీ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డిఎస్పీలు, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ముఖ్యంగా మహిళ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ స్థానాల గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలి : బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ల పిలుపు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకరర్ లు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఎంపీ, ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ మేరకు ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ బీజేపీ తరపున పోటీ చేసేందుకు పలువురు అభ్యర్థులు ఉత్సాహాన్ని చూపుతున్నారని అన్నారు. దీనికి గత 10 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రన్ని భ్రష్టు పట్టించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు ఉన్నందుని బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ...జిల్లాలో సంస్థాగతంగా ఇప్పటికే బీజేపీ బలంగా ఎదిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు జడ్పీ చైర్మన్ స్థానాల కైవసం కోసం బిజెపి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. బిజెపిలో కష్టపడే తత్వం ఉన్న కార్యకర్త వ్యవస్థ ఉందన్నారు. ఇతర పార్టీలోనీ కార్యకర్త ల మాదిరిగా కాకుండా ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలు బిజెపిలో ఉన్నారని పేర్కొన్నారు. మెజార్టీ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలను బిజెపి కైవసం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, మయూరి చంద్ర నగేష్ రమేష్ . రాజు విజయ్‌రాకేష్‌పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

ఆలేరు :అమృత్ తెలంగాణ: పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని డిప్యూటీ సి ఈ ఓ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన జడ్పిటీసీ,ఎంపీటీసీ ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలింగ్ రోజు పీవో,ఏపీవోలు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,శిక్షణలో ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజు ఇచ్చే ఫారాలు,నివేదికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతీ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం(2001- 02)



అమృత్ తెలంగాణ అక్టోబర్ 06 కోరుట్ల రూరల్ అయిలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులు సుధాకర్, భూమాచారి, ప్రేమనందం, లక్ష్మి నర్సయ్యలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఒకరికొకరు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో సంతోషంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.

# పాము కాటుకు గురైన వ్యక్తికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 06 మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మీర రాజ శేఖర్ కు వ్యవసాయ కూలి పని మక్క కోయదానికి వెళ్ళినప్పుడు అ మక్కలో ఉన్న నాగ పెంజర పామును చూచుకోకపోవడంతో, అ పాము మీర రాజ శేఖర్ ను కాటు వేసింది.తమతో పాటు 10వ తరగతి చదువుకున్న స్నేహితుడీకి పాము కాటు వేసిన విషయం తెలియడం తో అతని ఆర్థిక పరిస్థితి బాగా లేదని తెలుసుకొని 17,500రూపాయలు సహాయం అందించి నీకు మేము ఉన్నామని ఎస్ ఎస్ సి 2005-06 క్లాస్ మేట్స్ ఆత్మ స్థైర్యాన్ని నింపారు. వ్యవసాయ రైతులు,కూలీలు జాగ్రత్తగా ఉండాలని పలువురు కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసులు చర్యలు

పోలీసుల కృషికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ అభినందనలు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మాజీపేట మూలమలుపు వద్ద ఉన్న రహదారిపై చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటీవల ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ. "రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం" అని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు, ప్రజలను రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు నివారించేందుకు అందరూ భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

జన్నారం :అమృత్ తెలంగాణ: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత కావాలని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు. సోమవారం వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని అటవీ రేంజ్ కార్యాలయంలో, ఇందన్ పెల్లి రేంజ్ కార్యాలయం, తాళ్లపేట రేంజ్ కార్యాలయాల్లో అటవీ శాఖ అధికారులచే ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అటవీ జంతువులపై ప్రేమ కరుణాదయ కలిగి ఉండాలన్నారు. అడవుల పెంపుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అడవులు సమృద్ధిగా ఉంటేనే అందులో అటవీ జంతువులు సమృద్ధిగా నివసిస్తాయన్నారు.

# ప్రత్యేక తరగతులు పరిశీలించిన జిల్లా విద్యాధికారి..



భువనగిరి :అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఈరోజు ప్రారంభమైన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గారు కందుల సత్యనారాయణ గారు కోనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. తరగతి గదిలో కూర్చొని విద్యార్థులతో పాటు పదవ తరగతి గణిత పాఠాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడి బోధనను పరిశీలించారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఈరోజు నుండి ప్రారంభమైన పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు శ్రద్ధతో నడిపించాలని ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయులు తరగతులను పర్యవేక్షించాలని ఆయన కోరారు.

# రమణమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



మునుగోడు :అమృత్ తెలంగాణ: మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సూర రమణమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి రమణమ్మ భౌతికానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమర్శించి పదివేల ఆర్థిక సాయంని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్ :అమృత్ తెలంగాణ: రైతులకు అండగా ఉంటామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం కురిసిన భారీ వర్షం కు ముధోల్ లో తడిసిన సోయపంటను సోమవారం పరిశీలించారు. సోయా దిగుబడులు కోసి కల్లంలో అరబెట్టగా ,బారి వర్షంకు తడిసిపోయి నష్టం జరగడం దురదృష్టకరమన్నారు. రైతులు దిగులు చెందకూడదని రైతుల వెన్నంటి ఉంటాననిచెప్పారు. నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆదుకునేలా భరోసా ఇచ్చారు.సోయా పంట విషయమై అసెంబ్లీలో లేవనెత్తుతా అని అన్నారు. ప్రభుత్వం స్పందించి త్వరలోనే సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు. తడిసిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.అలాగే పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే వెంట మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ సర్పంచ్,ఎంపిటిసి గంట శ్రీనివాస్,దేవోజీ భూమేష్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సపటోల్ల పోతన్న,జీవన్, మోహన్ యాదవ్, బత్తినోళ్ల సాయి,బాలు, పాటు రైతులుతదితరులున్నారు.

# గెలిచే అభ్యర్థులనే పోటీలో నిలుపుతాము: ఎమ్మెల్యే



జన్నారం : అమృత్ తెలంగాణ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్లు ఇస్తామని, మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలు, జడ్పిటిసిని కైవసం చేసుకుంటామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ బంకట్ హాల్ లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, ఎంపీటీసీ ఆశావాహుల తో సమావేశం నిర్వహించారు. అనంతరం ఒక్కొక్క పంచాయతీ నుండి కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. దేశంలో గత ఎన్నికల్లో జరిగిన ఓటు చోరీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, పార్టీ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి ఏనుగు సుభాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, నందు నాయక్ అజ్మత్ ఖాన్ సోహిన్షా పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధమై ఉండాలి.

ఎన్నికల నియమావళి నిబంధనలపై సిబ్బందికి సూచనలు.
ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలి.
మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమ నిబంధనలు పాటించాలి.
జిల్లాలో ఇదివరకే చెక్ పోస్ట్ ల ఏర్పాటు
అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర ఎన్నికలను ప్రభావితం చేసే బహుమతుల రవాణా నిషేధం.
సమస్యలను సృష్టించే వారిని, రౌడీలను, సస్పెక్టను బైండోవర్ చేయాలని సూచన.
శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణ నిర్వహించడానికి ముందస్తు చర్యలో భాగంగా ఈరోజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం నందు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు సర్కిల్ అధికారులు డిఎస్పీలతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సమావేశం ఏర్పాటు చేసింది సూచనలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలలో ఏ ఒక్క అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు నిజాయితీతో విధులు నిర్వర్తించి ఎన్నికలను సమిష్టి కృషితో పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి మందస్తు చర్యల్లో భాగంగా పలువురు నేరస్తులను, సమస్యలను సృష్టించే వ్యక్తులను, రౌడీలను, సస్పెక్టను బైండోవర్ చేస్తూ ఉండాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, అక్రమంగా మద్యం, డబ్బు, ఎన్నికలను ప్రభావితం చేసేలా ఉండేటువంటి బహుమతులను రాకుండా చెక్ పోస్టను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళిని పోటీ చేసే ప్రతి ఒక్కరు పాటించాలని నిబంధనలు, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలలో ఫ్లయింగ్ స్పాట్స్, ఎస్ ఎస్ టి టీమ్స్, ఎఫ్ ఎస్ టి టీమ్స్ ఏర్పాటు చేసి నిబంధనలు అతిక్రమించకుండా పర్యవేక్షించడం జరుగుతుంది. సమసాత్మక ప్రాంతాలను, సమసాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలకు ముందుగానే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఎక్కువ బందోబస్తు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉన్నటువంటి గన్ లైసెన్సుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిపై తగు చర్యలను చేపట్టాలన్నారు. సోషల్ మీడియా లో దుష్ప్రచారం జరగకుండా, మరియు వదంతులను వ్యాప్తి చేయకుండా ప్రత్యేకమైన బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చిలు, రూట్ మార్చల నిర్వహించి ప్రజలలో విశ్వాసం పెంచేలా పోలీసు పట్ల నమ్మకం పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమావేశాలు, సభలు ఏర్పాటు చేయాలన్న ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిబంధనను పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల ను సెక్టార్ల వారీగా విభజించి రూట్ బందోబస్తును సక్రమంగా నిర్వర్తించేలా సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు, డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పలు శుభకార్యాలలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహాది శుభాకార్యాలకు హాజరై వారికి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారివెంట మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, అక్షయ్, దినేష్ తదితరులు ఉన్నారు

# మెజార్టీ స్థానాల్లో జెండా ఎగరేద్దాం

అన్ని స్థానాల్లో మనకే అనుకూల
స్థానిక ఎన్నికలకు క్యాడర్ సన్నద్ధం కావాలి
బిజెపి శ్రేణులకు ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకరర్ లు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై ఎంపీ, ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ మేరకు ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ బీజేపీ తరపున పోటీ చేసేందుకు పలువురు అభ్యర్థులు ఉత్సాహాన్ని చూపుతున్నారని అన్నారు. దీనికి గత 10 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రన్ని భ్రష్టు పట్టించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు ఉన్నందుని బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ...జిల్లాలో సంస్థాగతంగా ఇప్పటికే బీజేపీ బలంగా ఎదిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు జడ్పీ చైర్మన్ స్థానాల కైవసం కోసం బిజెపి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. బిజెపిలో కష్టపడే తత్వం ఉన్న కార్యకర్త వ్యవస్థ ఉందన్నారు. ఇతర పార్టీలోనీ కార్యకర్త ల మాదిరిగా కాకుండా ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలు బిజెపిలో ఉన్నారని పేర్కొన్నారు. మెజార్టీ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలను బిజెపి కైవసం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, మయూరి చంద్ర నగేష్ రమేష్ . రాజు విజయ్ రాకేష్ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'డాక్టర్ల గూడెం'

జమ్మికుంట :అమృత్ తెలంగాణ: 'పట్టుదల ఉంటే దేన్నైనా సాధించొచ్చు' అని నిరూపిస్తున్నారు ఆ పల్లె యువత. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఓ మారుమూల వ్యవసాయ ఆధారిత గ్రామం నేడు వైద్య వృత్తికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలం మోత్కులగూడెం నుంచి సుమారు 35 మంది యువత ఎంబీబీఎస్ డాక్టర్లు అయ్యారు. మరికొందరు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.

తల్లిదండ్రుల కష్టాన్ని చూసి, తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదువుతున్న ఈ గ్రామం పిల్లలు.. వైద్య వృత్తికి వన్నె తెస్తున్నారు. ఈ కారణంగానే మోత్కులగూడెంను పరిసర ప్రాంతాల ప్రజలు ముద్దుగా 'డాక్టర్ల గూడెం' అని పిలుచుకుంటున్నారు.

జమ్మికుంట పట్టణానికి అతి సమీపంలో ఉన్న గ్రామం మోత్కులగూడెం. పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. సుమారు 6వేల జనాభా ఉన్న ఈ చిన్న గ్రామం ప్రస్తుతం ఎంబీబీఎస్ డాక్టర్ల నిలయమైంది. ప్రతి ఏటా నీట్ పరీక్షల్లో ఈ గ్రామం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో కూడా చాలామంది సీట్లు సాధించారు. ఇప్పటివరకు సుమారు 35 మంది డాక్టర్లు తయారయ్యారు. ఇందులో ఇప్పటికే ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్య సేవలు అందిస్తున్న వారు, ఎంబీబీఎస్, ఆపై ఉన్నత చదువులు అభ్యసిస్తున్న వారు ఉన్నారు.

పేదలకు సేవ.. గ్రామానికే గర్వకారణం

మోత్కులగూడెం బిడ్డలు డాక్టర్లు అయ్యి, తమ గ్రామానికి, ప్రాంతానికి సేవలు అందించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామానికి చెందిన డాక్టర్ కిషోర్ కామిశెట్టి (ఎండి పల్మనాలజీ), డాక్టర్ ఉడుగుల సురేష్ (ఎంబీబీఎస్, ఎండి అనస్థీషియా, ఎండి జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఉడుగుల అనిత జమ్మికుంట పట్టణంలో సంజీవని ఆస్పత్రిని నడుపుతున్నారు. అలాగే, ప్రముఖ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (ఎండి జనరల్ ఫిజిషియన్) ఆదిత్య ఆస్పత్రిని స్థాపించి సేవలందిస్తున్నారు.

చాలా ఆనందంగా ఉంది

ఎక్కువ సంఖ్యలో ఎంబీబీఎస్ సీట్లు సాధించి, వైద్య వృత్తిలో ప్రవేశించడం చాలా ఆనందకరం. నేను తక్కువ ఫీజుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నాను. కొత్తగా ఎంబీబీఎస్ సీటు సాధించినవారు గ్రామాభివృద్ధికి, సమాజ ఆరోగ్యానికి



తోడ్పడాలి.

డాక్టర్ కిషోర్ కుమార్ కామిశెట్టి, ఎమ్‌డి పల్మనాలజీ

మోతుల్ర గూడెంకే గర్వకారణం

మోత్కుల గూడెంలో సుమారు 35 మంది ఎంబీబీఎస్ డాక్టర్ సీటు సాధించడం చాలా గర్వకారణం. నేను గోల్డ్ మెడల్ సాధించాను. ప్రస్తుతం సంజీవని ఆస్పత్రిని స్థాపించి, పేదలకు సేవలు అందించడంలో ఎంతో సంతృప్తిగా ఉంది. డాక్టర్ ఉడుగుల సురేష్

తల్లిదండ్రుల కష్టాన్ని చూసి చదివాను

మా తల్లిదండ్రుల కష్టాన్ని చూసి కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించాను. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివాను. డాక్టర్ అయి సమాజంలోని పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పం ఉంది. ఏబూసి అశ్విత (నీట్‌లో సీటు సాధించిన విద్యార్థిని)

పేదలకు వైద్యాన్ని అందించడమే లక్ష్యం

వైద్య వృత్తి ఎంతో గొప్పది. చిన్నప్పటి నుంచే సమాజ సేవ చేయాలన్న సంకల్పంతో కష్టపడి డాక్టర్ అయ్యాను. ఈ చిన్న గ్రామంలో సుమారు 35 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం గొప్ప విషయం. పేదలను దృష్టిలో పెట్టుకొని వైద్యాన్ని అందించడమే నా లక్ష్యం. డాక్టర్ ఆకుల శ్రీనివాస్

# కార్మికులకు 10 శాతం యారన్ సబ్సిడీ అందించాలి..



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: ఇందిరా మహిళా శక్తి చీరలకు పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులకు 10% యారన్ సబ్సిడీ అందించాలనీ సిఐటియు నేతలు చనిత జోలి శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఇందిరా మహిళా శక్తి చీరల మొదటి విడత ఆర్డర్ పూర్తికావస్తునందున కార్మికుల ఉపాధికి ఇబ్బంది కలగకుండా రెండో విడత ఆర్డర్ ను వెంటనే అందించాలని వారు కోరారుస్థానిక మరియు ఇతర రాష్ట్రాల కార్మికులకు రావలసిన 2023 సంవత్సరం 10% యారన్ సబ్సిడీ డబ్బులను వెంటనే అందించాలనీ, చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ నుండి సిరిసిల్లకు మార్చాలనిచేనేత శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ను నేతలు కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ , పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్ , అక్తర్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి..

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: సమానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల చేయాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సూచించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీని అందించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. అందరి కృషితోనే జెడ్పిటిసి తో పాటు 14 ఎంపీటీసీ స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళ్లకు చెప్పు లేనోడు కూడా కారులో తిరిగాడని ఎద్దేవ చేశారు. ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గెలుపొందే వారికి అధిష్టానం బి ఫామ్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం



గౌడ్, వైద్య శివప్రసాద్, లింగాల భూపతి, పూర్మాణి లింగారెడ్డి,మచ్చ శ్రీనివాస్, సత్తు శ్రీనివాసరెడ్డి, మునిగేల రాజు,మహిళా మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, రాపెల్లి ఆనందం, పెద్దూరి తిరుపతి పాల్గొన్నారు.

# పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: పీహెచ్సి పరిధిలో ఉన్న 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ రజిత అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డి ఎం హెచ్ ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సిబ్బంది హాజరు రిజిస్టర్లు, కేంద్ర ఆరోగ్య పథకాల పలు రికార్డులను పరిశీలించి రక్త పరీక్ష ల్యాబ్ ను పరిశీలించారు. రోగుల వద్ద నుండి సేకరించిన రక్త నమూనాలను సకాలంలో జిల్లా కేంద్ర తెలంగాణ ల్యాబ్ కు పంపించవలసిందిగా సూచించారు. అలాగే 0-5 సంవత్సరాల వ్యాధి నిరోధక



టీకాల( వ్యాక్సిన్) నిలువలను పరిశీలించారు. కోల్డ్ చైన్ 2 నుండి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మందుల నిల్వలను పరిశీలించి క్రమ పద్ధతిలో వ్యాక్సిన్ నిల్వ చేయాలని ఫార్మసీ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారికి డాక్టర్ శరణ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమీ జాక్సన్ కొత్త డేటింగ్ పై ఆగని రూమర్లు



అందాల ఎమీ జాక్సన్ బ్రిటన్ కి చెందిన బిలియనీర్ జార్జి పనాయటౌని పెళ్లాడి ఒక బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల ఈ జంటకు బ్రేకప్ అయ్యిందన్న గుసగుసా వినిపిస్తోంది. అంతేకాదు గాసిప్ గర్ల్ స్టార్ ఎడ్ వెస్ట్ విక్ తో ఎమీజాక్సన్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే వెస్ట్ విక్ పుట్టినరోజు వేళ ఇద్దరూ అతని కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఎడ్ విక్ 35వ పుట్టినరోజు వేడుకల్లో ఎమీజాక్సన్ అతడికి ఎంతో సన్నిహితంగా కనిపించింది. ఈ వీడియోలో ఎడ్ తన పుట్టినరోజు కేక్ ను కట్ చేస్తున్నప్పుడు అమీ అతనితో పాటు నిలబడి కనిపించింది. తన ప్రియమైన వారితో కలిసి వేడుకలో ఎడ్ విక్ నవ్వులు చిందిస్తూ కనిపించాడు. ఎడ్ విక్ తన బర్త్ డే కేక్ కట్ చేసి కొవ్వొత్తులను ఊదుతూ ఈ వీడియోలో కనిపించాడు. ఎడ్- ఎమీజాక్సన్ జంట ఇటీవల రాయల్ అస్కాట్- 2022కి హాజరయ్యారు. ఈ సంవత్సరం ప్రారంభంలో స్పెయిన్ లో విహారయాత్రలో కూడా కనిపించారు. గత డిసెంబర్ లో సౌదీ అరేబియాలోని రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు. తక్షణమే ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఆ ఇద్దరి అనుబంధంపైనా మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఆ ఇద్దరి నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఎమీ జాక్సన్ చివరిగా 2.0 చిత్రంలో కనిపించింది. ఇందులో రజనీకాంత్ - అక్షయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఎమీ ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో నివాసం ఉంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో .. తన కొడుకు ఆండ్రియాస్ కొంచెం పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని .. భారతదేశంలో షూటింగ్ లను మిస్సవుతున్నానని కూడా పేర్కొంది.

# నిలువెత్తు అందగత్తె అదరహో


తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహో అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి



వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.

# వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్


సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హోదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరిలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు



కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.




# స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుదీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమధ్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com